


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 356 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ బుధవారం జులై 23 2025

# రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం

**-ఢిల్లీకి వెళ్లడంలో అర్ధ సెంచరీ సాధించారన్న కవిత**

**-బీసీ రిజర్వేషన్లపై జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్లైట్ మోడ్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఆయన ఈ రోజు కూడా ఢిల్లీకి వెళుతున్నారని, దేశ రాజధానికి వెళ్లడంలో ఆయన ఇప్పటికే అర్ధ సెంచరీ సాధించారని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇన్నిసార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఒప్పించే ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గట్టిగా మాట్లాడాలని సూచించారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారని, అయితే బీసీలు పార్టీల పరంగా రిజర్వేషన్లు కోరుకోవడం లేదని తెలిపారు. చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను వారు కోరుకుంటున్నారని తెలిపారు. రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే బీసీ బిడ్డలు వారిని వదిలి పెట్టరని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండు జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతున్న మాటలు బాధాకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి గతంలోనే పంపించినప్పటికీ రాష్ట్రపతి వద్ద పెండింగులో పెట్టి తిరిగి పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుకు మతపరమైన రంగు పులిమి బీజేపీ బిల్లును పాస్ చేయడం లేదని విమర్శించారు. గుజరాత్‌లో ఎలాంటి రిజర్వేషన్లు ఇచ్చారో అందరికీ తెలుసని, తెలంగాణ విషయంలో మాత్రం బీజేపీ మరో రకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ 50 శాతానికి పైగా రిజర్వేషన్లను అమలు చేస్తోందని కవిత వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి న్యాయస్థానాల పరిధిలో ఉందని సాకులు చెబుతోందని విమర్శించారు. బీసీ బిడ్డలను రిజర్వేషన్లకు దూరంగా ఉంచాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు



# బెట్టింగ్ యాప్ కేసు.. ఈడీని సమయం కోరిన రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి

**-నలుగురికి నోటీసులు జారీ చేసిన ఈడీ**

**-షూటింగ్ బిజీ కారణంగా సమయం కోరిన రానా దగ్గుబాటి**

**-తనకు కేటాయించిన తేదీన హాజరు కాలేనని సమాచారం ఇచ్చిన మంచు లక్ష్మి**

బెట్టింగ్ యాప్‌ల కేసు విచారణకు హాజరయ్యేందుకు సినీ నటులు రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి ఈడీని గడువు కోరారు. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరు కావాలని వీరితో పాటు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండలకు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. రేపు రానా దగ్గుబాటి విచారణకు హాజరు కావాల్సి ఉండగా, షూటింగ్ నిమిత్తం సమయం కావాలని ఆయన కోరారు. షూటింగ్ బిజీ కారణంగా తన షెడ్యూల్‌ను మార్చాలని విజ్ఞప్తి చేశారు. మంచు లక్ష్మి ఆగస్టు 13న ఈడీ అధికారుల ముందు హాజరు కావాల్సి ఉంది. అయితే, తాను కూడా ఆ రోజు హాజరు కాలేనని మంచు లక్ష్మి ఈడీకి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ప్రకాశ్ రాజ్ జులై 30న, విజయ్ దేవరకొండ ఆగస్టు 6న ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన



కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది

# ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. ఆయన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు ధన్ ఖడ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు సంతకం చేసి లేఖను హోంశాఖకు పంపించారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా చైర్మన్ హోదాలో జగదీప్ ధన్ ఖడ్ రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు. తొలిరోజు కార్యకలాపాలు ముగిసి సభ మంగళవారానికి వాయిదా పడిన తర్వాత ధన్ ఖడ్ తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్ల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన రాజీనామా లేఖను సమర్పించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతిని కోరారు. కాగా, ఉపరాష్ట్రపతితో పాటు పలు పదవులు నిర్వర్తించిన జగదీప్ ధన్ ఖడ్ దేశానికి ఎంతో



సేవలందించారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ట్వీట్ చేశారు.

# శాటిలైట్ సర్వే ద్వారా పంట వివరాల సేకరణ



**-: సీఎం చంద్రబాబు ఆదేశాలు -వ్యవసాయం, అనుబంధ రంగాలపై సమీక్ష**

**-నాలుగు గంటల పాటు లోతైన చర్చ-శాటిలైట్ సర్వే ఫలితాలు బాగున్నాయన్న చంద్రబాబు**

**-ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయి డేటాతో సరిపోల్చాలని సూచన-'కోకో ముంజ్'పై ప్రశంసలు**

రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర చర్యలు చేపట్టారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై నిర్వహించిన సమీక్షలో ఆయన శాటిలైట్ సర్వే ద్వారా పంటల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు.

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వే ఫలితాలు సమగ్ర సమాచారాన్ని అందించాయని, ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయి డేటాతో సరిపోల్చాలని సూచించారు. ఒకే ప్రాంతంలో ఒకే తరహా పంటల సాగుకు రైతులకు మార్గదర్శనం అందించాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా నిరంతర సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ల్యాండ్ రీసర్వే తర్వాత రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనతో పాటు వ్యవసాయ రికార్డుల నవీకరణ కూడా చేపట్టాలని స్పష్టం చేశారు.

సమీక్షలో నాలుగు గంటలకు పైగా లోతైన చర్చ జరిగింది. రైతులకు మేలు చేసే సూచనలతో పాటు, జలవనరుల శాఖ అధికారులతో నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు. అన్ని కాలువల ద్వారా నీటిని చిట్టచివరి ఆయకట్టు వరకు విడుదల చేయాలని, నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా గుంటూరు ప్రాంతానికి సాగునీరు అందించాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలతో త్వరలో వర్చువల్ సమావేశాలు నిర్వహించి నేరుగా సంప్రదింపులు జరిపేందుకు సీఎం సిద్ధమయ్యారు.

ఏఐ చాట్ బోట్‌తో రైతులకు సహకారం: పంటల ప్రణాళిక, విలువ జోడింపు, సాంకేతిక సహకారం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్ బోట్‌ను వినియోగించాలని సీఎం సూచించారు. 47.41 లక్షల మంది రైతుల ఈకేవైసీ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇ-పంట ద్వారా అర్హులను గుర్తించి, ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై దృష్టి: ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూసారం తగ్గుతోందని, రైతులకు సరైన మార్గదర్శనం ద్వారా వీటిని నియంత్రించాలని సీఎం సూచించారు. ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇవ్వడం ద్వారా జపాన్, తైవాన్ వంటి దేశాలకు ఎగుమతులు సాధ్యమవుతాయని తెలిపారు. టాటాతో ఒప్పందం ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్, డ్రోన్ల వినియోగం ద్వారా పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు.

**మొబైల్ రైతు బజార్లు, సూక్ష్మ సేద్యం:** నగరాల్లో అపార్ట్‌మెంట్ల వద్ద మొబైల్ రైతు బజార్ల ఏర్పాటుతో ఉత్పత్తులను నేరుగా విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, 30 రోజుల్లో కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. సూక్ష్మ సేద్యం ద్వారా ఉద్యాన పంటల సాగును విస్తరించాలని, రాయలసీమలో కాలువలతో పాటు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని సూచించారు.

మత్స్య, పశుసంపద రంగాలకు ప్రాధాన్యత: మత్స్యకారులకు సముద్ర మత్స్య సంపద వివరాలను యాప్ ద్వారా అందించాలని, సీవీడ్ సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యతపై రాజీ లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలు పాటించే రైతులకు సబ్సిడీలు అందించాలని ఆదేశించారు. పశు సంపద రంగంలో 15 శాతం వృద్ధిని లక్ష్యంగా నిర్దేశించారు.

'కోకో ముంజ్'పై ముఖ్యమంత్రి ప్రశంసలు: కొబ్బరితో తయారు చేస్తున్న 'కోకో ముంజ్' సంస్థ ఉత్పత్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి... సంస్థ ప్రతినిధిని అభినందించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయం-అనుబంధ రంగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు

# మాకు ఏది అవసరమో అదే చేస్తాం:

**- ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన**

యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఆంక్షలు మరియు పాశ్చాత్య దేశాల ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యా నుంచి చమురు దిగుమతులపై భారతదేశం తన వైఖరిని స్పష్టం చేసింది. భారతదేశం తన ఇంధన భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నొక్కిచెప్పారు. ప్రజలకు ఇంధన భద్రత కల్పించాలనే భారతదేశ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు, ముఖ్యంగా యూరోపియన్ భద్రతా సంక్షోభం నేపథ్యంలో ప్రపంచ ఇంధన మార్కెట్లో ద్వంద్వ ప్రమాణాలకు వ్యతిరేకంగా హెచ్చరించారు. మాకు ఏది అవసరమో అది చేస్తాం అని మిస్రీ స్పష్టం చేశారు. రష్యా నుంచి ముడిచమురును శుద్ధి చేసి, దాన్నుంచి వచ్చిన ఇంధనాలను, జెట్ ఫ్యూయల్ ను యూరప్‌కు ఎగుమతి చేసే భారత్, టర్కీ, యూఏఈ వంటి దేశాలపై యూరోపియన్ యూనియన్ విధించిన కొత్త ఆంక్షలు ప్రభావం చూపుతాయని అంచనా. ఇప్పటికే, భారతదేశం నుంచి యూరప్ దేశాలకు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. ఇటీవల అమెరికా కూడా రష్యా చమురును దిగుమతి చేసుకుంటే తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని భారతదేశం, చైనా, బ్రెజిల్ వంటి దేశాలను హెచ్చరించింది. ఈ పరిణామాలు భారతదేశం తన ఇంధన అవసరాలను తీర్చడానికి రష్యా చమురుపై ఆధారపడటం కొనసాగిస్తుందని స్పష్టం చేసింది. జాతీయ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత అని తన వైఖరిని పునరుద్ఘాటించింది.



# ఎన్.సురవరం గ్రామంలో పొలంపిస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఏవో.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలంలో ఎన్.సూరవరం గ్రామంలో తునిమండల వ్యవసాయ అధికారి పొలం పిలుస్తుంది కార్యక్రమమును మంగళవారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హాజరైన రైతులకు , కౌలు రైతు కార్డులు, చిరుధాన్యాలు పంట లుపై అవగాహన కల్పించి, రైతులను ప్రోత్సహించి, వరి గట్ల పైన మరియు ప్రతి పంట లోను సరుగుడు పంట లోను అంతర పంటగా మినుములు, కందులు, పంటలు వేసే రైతులను గుర్తించి విత్తనాల పంపిణీ చేయడం జరిగింది, గ్రామసభ అనంతరం వరి నారుమడులను వ్యవసాయ అధికారి పరిశీలించి, నారుమడి యాజమాన్య పద్ధతులు పై రైతులకు



అవగాహన కల్పించి, ముఖ్యంగా నారు మడిలో సూక్ష్మధాతు లాభ నివారణకు జింక్ సల్ఫేట్ ను పిసికారి చేయించి, కాంప్లెక్స్ ఎరువులు కాకుండా సూటి ఎరువులు అనగా యూరియా రెండు కేజీలు పొటాషియం కేజీ కలిపి, రెండు దఫాలుగా వేసుకుని, నారు తీయడానికి వారం రోజులు ముందుగా కార్బో



ఫిరాన్ 3జి గులి క లు 800 గ్రాములు ఒక ప్యాకెట్ విత్తనములకు వేసుకోవాలని వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేసియున్నారు, ఈ కార్యక్రమమునకు చింతమనేడి అబ్బాయి, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి కె.వి శివకుమారి, గ్రామ ఉద్యానవన అధికారి జి. రాంబాబు పాల్గొన్నారు.

# కార్మికులలకు కనీస వేతనాలు ఇవ్వాలి.....

**-సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ పద్మ.**

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు , స్కూల్ స్కూల్ ఆయాలు మరియు స్కూల్ నైట్ వాచ్మెన్లు మూడు రంగాల సీఐటీయూ ఆధ్వర్యంలో మహాసభ మంగళవారం జరిగింది.
ఈ మహాసభకు జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రమళ పద్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రమళ్ల పద్మ కోటనందూరు మండలసీఐటీయూ కార్యదర్శి షేక్ పద్మ మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని , విద్యార్థులకు మెనూ చార్జీలు రూ:20లు ఇవ్వాలని పెంచిన మెనూ చార్జీల జీవో అమలు చేయాలని , గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సప్లై చేయాలని , వేతనాలు ,బిల్లులు 5 వ తేదీ లోపే



ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రాజకీయ వేధింపుల ఆపాలని డిమాండ్ చేశారు , అదేవిధంగా స్కూల్ శానిటేషన్ వర్కర్స్ కి మాస్కులు మరియు గ్లౌజులు ప్రభుత్వమే ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఎనిమిది మందితో కమిటీ వేయడం జరిగింది. అధ్యక్షురాలిగా బి అమ్మా జి , కార్యదర్శిగా ఎం దేవుడమ్మ ఎన్నికయ్యారు. స్కూల్ ఆయాలకు కూడా 7 గురు తో కమిటీ వేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా ఏ వెంకటలక్ష్మి మరియు





ఇ.అప్పలనరస ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ వరాలమ్మ ,ఎస్ సత్యవతి, పి సరస్వతి, కృష్ణమ్మ ,రమణమ్మ ,లోవరాజు, నూకరత్నం, లోవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రేబాక శ్రీ గూడుపమ్మ అమ్మవారిని దర్శించుకున్న వైస్ ఎంపీపీ వీసం నానాజీ

అక్షర విజేత,నక్కపల్లి :
ఆషాడ మాసం ఆఖరి మంగళవారం కావడంతో
మండలంలోని రేబాక శ్రీ గూడుపమ్మ తల్లి ఆలయం ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తుల తాకిడితో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. చల్లని తల్లి శ్రీ గూడుపమ్మఅమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.నక్కపల్లి వైస్ ఎంపీపీ వీసం నానాజీ, సుధాకర్ రాజు, రవిరాజు తదితర ప్రముఖులు దర్శించుకోగా
వారి గోత్రనామాలతో పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారికి పసుపు,కుంకుమలు సమర్పించారు.. అనంతరం సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను,కరణం ఈశ్వరరావు అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటాలతోవైస్ ఎంపీపీ వీసం నానాజీ తదితరులను సత్కరించారు.పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు రేబాక శ్రీ గూడుపమ్మ అమ్మవారిని దర్శించి ధరించారు.



# చిన్నారులకు ఫిజియోథెరపీ సేవ లు....

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రములో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ టిఎన్ఎస్ సోమేశ్వరరావు చిన్నారులకు అవసరమాగు పలు వ్యాయామాలు చిన్నారుల చేత చేయించారు. కేంద్రంలోని నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చని అన్నారు. మండలంలో మిగిలిన వారు ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చిన్నారులు తల్లిదండ్రులను ఇంటి వద్ద సేయు వ్యాయామాలు, పౌష్టికాహారం ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు, ఐ ఈ ఆర్ పి లు ఎం రాంబాబు , ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# టి.జే.నగరం మరియు బొద్దవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమము...

**-వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.**

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం లో టి.జె.నగరం మరియు బొద్దవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి నారుమడి సాగు వివరాలు మరియు వరి విత్తనశుద్ధి గురించి వివరించడం జరిగింది వరి విత్తనాలకు సుడోమోనాస్ పౌడర్ తో విత్తనశుద్ధి చెయ్యడం ద్వారా వరిలో వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చునని చెప్పారు . మెరక భూములలో రాగులు మినుములు కందులు సాగు చెయ్యమని చెప్పారు. తొలకరి మినికిట్ మినుములు, వరి పంట గట్లపై సాగు చెయ్యటానిక్ కందులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని వారికి చెప్పడం జరిగింది.

అలాగే వరి పంట సాగు చేసే ప్రతి రైతు పంటల బీమా చేయించుకోవాలని చెప్పారు ఎకరానికి 769/- రూ కట్టి పంటల బీమా మీ సేవ నందు చేయించి కోవాలని చెప్పారు .క్రాప్ లోన్ తీసుకొనే రైతులకు బ్యాంకు వాళ్ళే భీమా చేస్తారు అని చెప్పారు.
కౌలుకి సాగు చేస్తున్న కౌలు రైతులందరూ ఆర్ కే ఎస్ నందు నమోదు చేయించుకుని సి సి ఆర్ సి కార్డు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వరి పొలం గట్ల మీద వెయ్యుటకు కందులు విత్తనాలు రైతులకు ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఏఈవో లు జగ్గ అప్పారావు ,



సురేష్, వి హెచ్ ఎ శ్రీను మరియు గ్రామ నాయకులు రాంబాబు,రాము మరియు రైతులు పాల్గొనడం జరిగింది.





# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన చూపిస్తున్న ఎమ్మిగనూరు మండలం వ్యవసాయ అధికారి మదిరే పల్లి శివశంకర్

అక్షర విజేత ఎమ్మిగనూరు
నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని ఎమ్మిగనూరు మండల వ్యవసాయ అధికారి మదిరే పల్లి శివశంకర్ సూచించారు. మంగళవారం. కే .తిమ్మాపురం . టి ఎస్. కూలూరు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు నానో ఏరియా ప్రయోజనాలను వివరించారు నూతన పద్ధతుల ద్వారా ఖర్చు తగ్గించి దిగుబడును పెంచుకోవచ్చని వ్యవసాయ మండల అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం లో రైతులకు 80 శాతం రాయితీ తో అందిస్తున్న కిసాన్ డ్రోన్స్ ను రైతులకు పంపిణీ చేసిన టీడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మరియు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



అక్షర విజేత మంత్రాలయం (కౌతాళం)
కౌతాళం మండలం కుంటానహాల్ గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి గ్రూప్ కు సంబంధించి కరి బసవన్న గౌడ్ మరియు నవీన్ గౌడ్ కు 80%రాయితీ పైన వచ్చిన డ్రోన్ ను అందచేసిన ఇంచార్జ్ , సబ్ కలెక్టర్.వ్యవసాయంలో పెట్టుబడిని తగ్గించడానికి రైతులు సమిష్టిగా డ్రోన్‌లను ఉపయోగించాలన్నారు. కిసాన్ డ్రోన్లు ఉపయోగించటం ద్వారా రైతులు సమయంతో పాటు ఖర్చు ఆదా చేయవచ్చు టీడీపీ ఇంచార్జ్పెద్ద పొలాలకు డ్రోన్ల వాడకం చాలా ఉపయోగకరంగా ఉంటుందని,తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలను ఈ డ్రోన్లు కవర్ చెయగలవ్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.ప్రజలకు అందించే సంక్షేమ పథకాల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించిన చూడి.సతీష్ నాయుడు. 10 లక్షలు విలువ చేసే డ్రోన్ పై 8లక్షలు రాయితీ పోగా 2 లక్షలు రైతులతో కట్టింకున్నాం మండల వ్యవసాయ అధికారి శేషాద్రి కార్యక్రమంలో సురేష్ నాయుడు , టీవీ ఎల్ ఎల్ సి చైర్మన్ టిప్పు సుల్తాన్,సొసైటీ చైర్మన్లు వెంకటపతి రాజు,మారెప్ప,ఎరిగేరి రామలింగ,కురువ వీరేష్, సౌద్రి బసవరాజు, డి ర్. రాజనందన్,పట్టాభి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలకు మరియు రోడ్డు లకు మంజూరైన 43 లక్షల తో నిర్మించనున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి .వి .జై నాగేశ్వర్ రెడ్డి



అక్షర విజేత ఎమ్మిగనూరు
గోనెగండ్ల మండలం కేంద్రంలోని చాకలి వీధిలో నరేదా పథకం కింద మంజూరైన రూ.43 లక్షలతో నిర్మించనున్న రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.

## -వర్షం కురిసినా పుల్లారావు పై విమర్శలా... టీడీపీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలాలి

అక్షర విజేత చిలకలూరిపేట చిలకలూరిపేటలో రికార్డు స్థాయిలో 61.77 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణంగా గంటకు 10 నుండి 20 మిల్లీమీటర్ల వర్షం కురిస్తేనే భారీ వర్షంగా పరిగణిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో చిలకలూరిపేటలో భారీ వర్షం కురిసినపుడు లోతట్టు ప్రాంతాల్లో కొంచెం సేపు అయినా నీరు నిలవకుండా ఎలా ఉంటుందని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి ప్రశ్నించారు.కొందరు ఉద్దేశపూర్వకంగానే అధిక వర్షాలు వచ్చినా రోడ్లపై నీరు నిలిచిందని విమర్శించడం సరికాదని ఆయన తప్పుపట్టారు. ప్రతిపక్ష పార్టీలు గతంలో అధికారంలో ఉన్నప్పుడు కొన్ని ప్రాంతాల్లో మూడు రోజుల నుండి వారం రోజుల పాటు రోడ్లపై నీరు నిలిచిన విషయాన్ని మర్చిపోయారా అని మౌలాలి ప్రశ్నించారు.చిలకలూరిపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పత్తిపాటి పుల్లారావు పరిస్థితిని సమీక్షించి, ముందుచూపు తో కాలువల్లో పూడికతీత పనులు చేయించి, నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నారని, కాలువలపై ఆక్రమణలను తొలగింపచేశారని, చిలకలూరిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మౌలాలి ప్రశంసించారు. ముఖ్యంగా సంజీవ నగర్ వంటి లోతట్టు ప్రాంతం నీటి ముంపునకు గురికాకుండా అంచనాలు రూపొందించాలని కౌన్సిల్ హాల్లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పుల్లారావు అధికారులను ఆదేశించిన విషయాన్ని మౌలాలి ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిరంతరం అభివృద్ధి పనులు చేపడుతున్న ఎమ్మెల్యే పుల్లారావుపై కొందరు కావాలనే విమర్శలు చేస్తున్న పరిస్థితిని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి మౌలాలి తీవ్రంగా ఖండించారు.

# దొరికింది ఎరలే.. అసలు సొర చిక్కితేనే మద్యం కుంభకోణం ఆటకట్టినట్టు.. పసుపుకుంకుమలు పోగొట్టుకొన్న ఆడబిడ్డలకు న్యాయం జరిగినట్టు. : ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట

- దశలవారీ మద్యనిషేధమని చెప్పి.. దశలవారీప్రణాళికతో వేలకోట్లు కొల్లగొట్టారు. : ప్రత్తిపాటి
- అధికారం శాశ్వతమన్న భ్రమతో అడ్డగోలుగా రాష్ట్రాన్ని లూఠీ చేశారు : ప్రత్తిపాటి.
- సాక్ష్యాలు.. ఆధారాలు రూపుమాపామని ఎప్పటికీ దొరకమని ఆనందించారు: ప్రత్తిపాటి.
- కూటమిప్రభుత్వ రాకతో వైసీపీఅవినీతి, దోపిడీ పుట్టలు బద్ధలయ్యాయి : ప్రత్తిపాటి
- చంద్రబాబు నిష్పక్షపాత విధానాలు.. సిట్ సమగ్ర విచారణతో 'మద్యం' దొంగలు వరుసక్రమంలో చెరసాలబాట పడుతున్నారు : ప్రత్తిపాటి
- వైసీపీనేతలు ఇప్పటికైనా రెడ్ బుక్ రాజ్యాంగం... కక్షసాధింపులనడం మానేసి... చట్టప్రకారం నడుచుకొని తమ సచ్ఛీలతను నిరూపించుకోవాలి : ప్రత్తిపాటి

" గత పాలకుల విచ్చల విడి అవినీతి.. విశృంఖల దోపిడీలో మద్యం కుంభకోణం చిన్న ఆవగింజంతే. సిట్ విచారణలో ఇప్పటివరకు దొరికింది చిన్నచిన్న ఎరలే..అసలు సొర చిక్కితేనే ఆల్కహాల్ కుంభకోణం ఆటకట్టినట్టు... కల్తీమద్యానికి బలైన వారి ఆత్మలకు శాంతి లభించినట్టు. రోడ్డునపడిన లక్షలాది కుటుంబాలకు న్యాయం జరిగినట్టు. పసుపుకుంకుమలు పోగొట్టుకొని జీవచ్ఛవాల్లా బతుకుతున్న ఆడబిడ్డలకు న్యాయం జరిగినట్టు. ఒక్కఛాన్స్ అని ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ అండ్ కో వాటాలు..వంతుల వారీగా రాష్ట్రాన్ని లూఠీ చేశారు. ముఖ్యంగా ఎన్నికలప్రచారంలో దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తాననిచెప్పిన జగన్... 5 స్టార్ హొటళ్లలో తప్ప.... ఎక్కడా మద్యం దొరక్కుండా చేస్తానని.. ఆడబిడ్డల అన్నగా చెబుతున్నానంటూ ఊదరగొట్టాడు. పదవిలోకి రాగానే తన హామీని గాలికి వదిలేసి.. గాలికంటే వేగంగా తన అవినీతిని విశ్వవ్యాప్తం చేశాడు. గ్రాఫిక్స్ ను తలదన్నేలా షెల్ కంపెనీలు సృష్టించి.. లక్షలకోట్లు దేశం దాటించేశాడు. శాశ్వత 'పవర్' భ్రమలతో చేసిన పాపాల్ని శాశ్వతంగా తుడిచిపెట్టవచ్చని భ్రమించారు..



అంతులేని తన ధనదాహానికి.. అధికారం దక్కడంతో జగన్ లోని లోని ధన పిపాసి నిద్రలేచాడు. ప్రజల.. ప్రభుత్వ ఆస్తులతో పాటు.. సహజవనరుల్ని చెరబట్టాడు. గుట్టుగా తన పనులు చక్కబెట్టేవారిని ఏరికోరి ఎంచుకొని మద్యం కుంభకోణానికి పథకరచన చేశాడు. చట్టం కళ్లుగప్పి చాకచక్యంగా ప్రజలసొమ్ము, రాష్ట్రసంపద కొట్టేశామని తమనెవరూ ఏమీచేయలేరని జగన్ అండ్ కో ఐదేళ్లపాటు అమితానందించారు. రాజ్యాంగ పరిమితుల్ని.. న్యాయసూత్రాలను.. ప్రజాభిప్రాయాలను.. ప్రతిపక్ష పార్టీలు సహా వ్యవస్థల్ని ఖాతరుచేయకుండా పవర్ లో ఉన్నామని పేట్రేగిపోయారు. శాశ్వతంగా అధికారంలో ఉంటామన్న ఆశల్లో తేలియాడుతూ... చేసిన పాపాలను అంతే శాశ్వతంగా తుడిచిపెట్టవచ్చని భ్రమించారు

అరపైసా అవినీతిలేని అంశంలో అన్యాయంగా చంద్రబాబుని అరెస్ట్ చేసి.. తప్పుడుకేసులతో జైలుకు పంపిన వారు.. ఇప్పుడు తమదాకా వచ్చేసరికి నీతివాక్యాలు చెబుతున్నారు

ప్రజలెన్నుకున్న కూటమిప్రభుత్వ రాకతో వైసీపీఅవినీతి, దోపిడీ పుట్టలు బద్ధలయ్యాయి చంద్రబాబు ప్రభుత్వ పారదర్శక పాలన.. నిష్పక్షపాత విధానాలు.. సిట్ సమగ్ర విచారణతో మద్యం మాఫియా గుట్టు రట్టయింది. దాంతో బిక్కచచ్చిపోయిన వైసీపీ దొంగల ముఠా.. సాక్ష్యాలు రూపుమాపినా..ఆధారాలు ధ్వంసంచేసినా ఎలా దొరికిపోయామా అన్న వేదనతో ఇప్పుడు గంగవెర్రులెత్తిపోతున్నారు. ఆపుకోలేని అక్కసు.. అదుపుతప్పిన ఆవేశంతో ప్రజాప్రభుత్వంపై విమర్శలు చేస్తూ... చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారు. అవినీతిపరుల్ని విడిచిపెట్టని చంద్రబాబు పట్టుదలతో.. కారాగారవాస భయంతో పాలకులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమ అరెస్టులు..కక్షసాధింపుల్ని సమర్థిస్తూ నోటికొచ్చినట్టు మాట్లాడిన వారే..ఇప్పుడు తమదాకా వచ్చేసరికి నీతివాక్యాలు చెబుతున్నారు. అరపైసా అవినీతిలేని అంశంలో అక్రమంగా అరెస్ట్ చేసి, తప్పుడుకేసులు మోపి, చంద్రబాబుని అన్యాయంగా జైల్లో పెట్టి వేధించి, రాక్షసానందం పొందిన వారే, ఇప్పుడు లబోదిబోమంటున్నారు. చేసిన తప్పులు... పాపాలు, ప్రజల కన్నీళ్లు.. మద్యం మహమ్మారికి రోడ్డునపడిన ఆడబిడ్డల ఆర్తనాదాలు తమను నీడలా వెంటాడుతాయనే కఠిన సత్యాన్ని వైసీపీ నేతలు ఇప్పటికైనా గుర్తించాలి. ప్రజల్ని నమ్మించవచ్చనే దుర్బుద్ధితో పదేపదే రెడ్ బుక్ రాజ్యాంగమంటూ నిందలు వేయడం మాని.. చట్టప్రకారంజరిగే పాలనకు.. న్యాయబద్ధమైన విచారణకు సహకరించి తమ సచ్ఛీలతను నిరూపించుకోవచ్చు. నిజంగా నీతిమంతులని రుజువైతే.. గతంలో మాదిరే ప్రజల్లోకి వెళ్లి మరలా వారి తీర్పుకోరవచ్చు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో సూచించారు

# నరసరావుపేట రూరల్ పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ .

అక్షర విజేత పల్నాడు జిల్లా

ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి.
దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి.
పెండింగ్ కేసులను తగ్గించాలని, దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీ పై దృష్టి సారించాలి.
ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువ కావాలి అని తెలిపారు.
ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన పిటిషన్ లను త్వరితగతిన విచారించి పూర్తి చేయాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, సిబ్బంది పనితీరును,మొత్తం రికార్డులను ఎఫ్ ఆర్ ఐ ఇండెక్స్,కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సంధర్భంగా యస్.పి నరసరావు పేట రూరల్ సిఐ కి మరియు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు....విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా పరిశీలించారు.

దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, తగిన సూచనలు సలహాలను చేశారు. పోలీస్ స్టేషన్ నందు సీసీటీఎన్ ఎస్ పనితీరు గురించి సి.ఐ ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.విచారణ దశలో ఉన్న పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ కు గల కారణాలు తెలుసుకుని, వాటి విచారణ వేగవంతం చేయడానికి పలు సూచనలు చేసారు. రౌడీషీటర్ లపై నిరంతర ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ కేసుల సిడి ఫైల్స్ ను, ఇతర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. పెండింగ్ లో ఉన్న కేసులను ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తిచేయాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. నరసరావుపేట రూరల్ పరిధిలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, సమస్యలు ఉండే ప్రదేశాలను గుర్తించి బీట్లను పెంచి గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. అక్రమ మద్యం, అక్రమ ఇసుక, గంజాయి మొదలైన నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, నిల్వలపై దృష్టి సారించాలని సూచించారు.

గ్రామ/వార్డు సచివాలయాల పోలీసుల సహకారంతో మహిళలపై జరుగుతున్న నేరాల అరికట్టడంపై దృష్టి పెట్టి, వాటిని అరికట్టాలని తెలిపారు.అంతే కాకుండా సైబర్ నేరాలు,ముఖ్యంగా లోన్ యాప్ ల మోసాలు, ఫోక్సో నేరాలపై విస్తృతంగా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా ఆదేశించినారు.





పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క యోగక్షేమాల విషయంలో ఎటువంటి సమస్య ఉన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందే వ్యవస్థకు వెన్నెముక అని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నరసరావు పేట రూరల్ సి.ఐ పి.రామకృష్ణ యస్.ఐ ఫైరోజ ఫాతిమా మరియు సిబ్బంది పాల్గొన్నారు



# మార్కెట్ యార్డ్ చైర్మన్ నియమితులైన టిడిపి కరీముల్లా కు శుభాకాంక్షలు తెలిపిన 29 వ వార్డు టీడీపీ నాయకులు...

అక్షర విజేత చిలకలూరిపేట

మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో.. చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన టిడిపి కరీముల్లాను ను 29 వ వార్డు టీడీపీ నాయకులు మంగళవారం నాడు ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలవ తో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి నియోజవర్గంలో పార్టీ అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తూ ఎంతో మందిని నాయకులుగా తీర్చిదిద్ది తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కారుకులయ్యారని,ప్రస్తతం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తూ వివిధ నియోజకవర్గాలకు పార్టీ పరిశీలకులుగా సేవలందించి పార్టీ గెలుపుకి కృషి చేసిన కరిముల్లాకి మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ఆశీస్సులతో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియామకం కావడం పట్ల నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పార్టీకి నిబద్ధతగా పనిచేసే కరిముల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా రైతులకు లబ్ధి చేకూరే విధంగా కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న ఫలాలను రైతులకు అందజేసి రైతులకు అండగా నిలవాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ షేక్ కరీముల్లా,29వ వార్డు అధ్యక్షులు షేక్ కరిముల్లా, బూత్ కన్వీనర్ నందం చంద్రశేఖర్,రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు బేరింగ్ మౌలాలి,మాజీ కో ఆప్షన్ మెంబర్,మౌలా బుడే,కో కన్వీనర్,జున్ను బుడే, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దరియా హుస్సేన్, కాలేషా,జానీ,అలీ,పట్టణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురుకొండ మల్లిబాబు,షేక్ అజారుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# రేబాక శ్రీ గూడుపమ్మ అమ్మవారి ఆలయంలో సీనియర్ జర్నలిస్ట్ జీవీఆర్ దంపతులకు సత్కారం



అక్షర విజేత,నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గంలో సీనియర్ జర్నలిస్ట్ గా గుర్తింపు పొందిన గట్టెం వెంకట రమణ దంపతులను మండలంలోని రేబాక గ్రామంలో గల శ్రీ గూడుపమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు ఘనంగా సత్కరించారు. చినదొడ్డిగల్లుకు చెందిన పాత్రికేయులు గట్టెం వెంకట రమణ, పాపలక్ష్మి దంపతులు రేబాక గూడుపమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో వారి పేరును పూజలు చేశారు.అదేగ్రామానికి చెందిన పాత్రికేయుడు నాయుడు శ్రీను దంపతులు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు సీనియర్ పాత్రికేయులు గట్టెం వెంకట రమణ, నాయుడు శ్రీనులను అమ్మవారి శేషవస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రత్న భరత్

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :



భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాయకరావుపేటకు చెందిన దంత వైద్యులు బొల్లవరపు రత్న భరత్ నియమితులయ్యారు. ఈ మేరకు రత్న భరత్ ను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.రత్న భరత్ గతంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా, పిఎంజెకేకేవై రాష్ట్ర అధికార ప్రతినిధిగా పని చేశారు.ఈ సందర్భంగా రత్న భరత్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తనకు పదవి కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ కేతినేని సురేంద్రమోహన్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రత్న భరత్ కు పదవి రావడం పట్ల బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్,బిజెపి నాయకులు దాసరి జగదీష్,వేముల వెంకటేశ్వరరావు,రాజు, కలిగట్ల మూలస్వామి, సూరిబాబు స్వామి, రాంబాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# స్వచ్ఛ ఆంధ్రా- స్వర్ణాంధ్రలో ప్లాస్టిక్ నియంత్రణ కు విశేష కృషి చేసిన బసీర్ ను అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

కావలి,





స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణంధ్రా లో భాగం కావలి పురపాలక సంఘములో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ రహిత అవగాహన కార్యక్రమాలలో ప్లాస్టిక్ భూత వేషధారణతో ప్రజలకు వినూత్నముగా అవగహన కల్పించిన యం.డి.బషీర్ శానిటరీ ఇన్స్పెక్టర్ నిఇటీవల తిరుపతిలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్రా %-% స్వర్ణంధ్రా" ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా యం.డి. బషీర్ శానిటరీ ఇన్స్పెక్టర్ కి అవార్డు ప్రధానం చేసిన సందర్భముగా మంగళవారం రోజున కావలి నియోజకవర్గ శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి యం.డి. బషీర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ని అభినందించినారు.మరియు కావలి పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు ఆధ్వర్యంలో శానిటరీ సెక్రటరీలు మరియు పురపాలక సంఘ సిబ్బంది యం.డి. బషీర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ని సన్మానించుకొనుట జరిగినది.

# కావలిలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు

**- దిగ్విజయంగా 4వ క్లస్టర్ లో పూర్తి చేసుకున్న సుపరిపాలనలో ముందడుగు డోర్ టు డోర్**

**- ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తో భారీ కేకులు కట్ చేయించిన క్లస్టర్ ఇంచార్జిలు**








కావలి,

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో ముందడుగు డోర్ టు డోర్ కార్యక్రమం సోమవారంతో 4వ క్లస్టరీ లో స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనలతో దిగ్విజయంగాపూర్తి చేసుకున్నశుభ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ "కండ్లగుంట మధుబాబు నాయుడు" క్లస్టర్ కో ఇంచార్జి హజరత్ వార్డు ఇన్చార్జి లు, బూతు ఇన్చార్జులు పార్టీ నాయకులు మంగళవారం భారీ కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేకులు కట్ చేసి పంచిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తమ సూచనలతో అప్పజెప్పిన కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించిన ఇన్చార్జి లకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.. ఇంకా ప్రతి క్లస్టరీలో కూడా శరవేగంగా సుపరిపాలన తొలిగెడుకు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఇన్చార్జిలు నాయకులు చేస్తున్నారన్నారు... రాష్ట్రం లోటు బడ్జెట్ లో చెప్పిన మాట ప్రకారం టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం కి ఏఇంటికి వెళ్లినా కూడా ప్రజలుఎంతో ఆదరిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసిపి అరాచక పాలన నుంచి బయటపడి ప్రజలు ఈరోజు శ్రీరాముని పాలనలో ఆనందంగా ఉన్నారన్నారు. త్వరలోనే మరికొన్ని చెప్పని పథకాలను కూడా టిడిపి ప్రభుత్వం అమలు చేయబోతున్నారని చెప్పారు.. కావలి నియోజకవర్గం లో నిరంతరం ప్రజలతోనే ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలోనే కోట్ల రూపాయలతోటి సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, డ్రైనేజీ లు, కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. కొన్నిచోట్ల రోడ్లు మరమ్మతులు పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు.. మరి కొన్నిచోట్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అది కూడా త్వరలోనే ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇప్పుడు ప్రజలు ఎంతో సంతోషంగా ప్రయాణం చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించబోతుందన్నారు.. గత వైసిపి ప్రభుత్వం ప్రజాధనాన్ని కొల్లగొట్టి దోచుకుంటే కూటమి ప్రభుత్వం సంపదను సృష్టించుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,టిడిపి సీనియర్ నాయకులు 4వ క్లస్టర్ ఇంచార్జ్ కండ్లగుంట మధుబాబు నాయుడు, కావాలి 19వ వార్డు ఇంచార్జ్ ఏగూరి చంద్రశేఖర్,క్లస్టర్ కో ఇంచార్జ్ షేక్ హజరత్,గంగినేని వెంకటేశ్వర్లు,శానం హరి,కుందుర్తి కిరణ్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొన్నారు..



# రేబాక శ్రీ గూడుపమ్మ సన్నిధిలో భజన కళాకారులకు ఘన సన్మానం

**ఉద్దండపురం భజన సమాజం సభ్యులను అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించిన ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు**



అక్షర విజేత,నక్కపల్లి : మండలంలోని రేబాక గ్రామంలో కొలువైన శ్రీ గురుపమ్మ తల్లి ఆలయంలో ఉద్దండపురం భజన సమాజం గాయకులను ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఇక్కడ అష్టాదశ శక్తి పీఠాలతో కొలువుతీరిన శ్రీ గూడుపమ్మ తల్లి ఆలయంలో భజన సమాజం గాయకులలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు.డోలు, హార్మోనియం వాద్యాలు ఉర్రూతలూగించాయి. ఈ సందర్భంగా ఉద్దండపురం భజన సమాజం సభ్యులను ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు అమ్మవారి శేషవస్త్రాలతో స త్కరించారు. మధ్యాహ్నం అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శానాపతి విజయ్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా దాడిశెట్టి ఈశ్వరరావు



అక్షర విజేత,నక్కపల్లి :
బీజేపీ అనకాపల్లి జిల్లా కార్యదర్శిగా అసెంబ్లీ నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు దాడిశెట్టి ఈశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఈశ్వరరావును ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈశ్వరరావు గతంలో యువ మోర్చా, కిసాన్ మోర్చా పదవులు సహా జిల్లా అధికార ప్రతినిధిగా పని చేశారు.ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తనకు పదవి కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ కేతినేని సురేంద్రమోహన్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈశ్వరరావుకు ఈ పదవి రావడం పట్ల బిజెపి శ్రేణులు సహా అభిమానులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# శాకంబరిగా శ్రీ కనకదుర్గమ్మ

ఆలమూరు, : ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ లో చింతలూరు కాలువ పక్కన వేంచేసియున్న కనకదుర్గమ్మ అమ్మవారు మంగళవారం శాకంబరీ అవతారంలో దర్శనమిచ్చారు. ఆషాఢ మాసంలో అమ్మవార్లను శాకంబరిగా అలంకరించి, పూజిస్తే వర్షాలు బాగా పడి కరువుకాటకాలు లేకుండా ప్రజలు సుభిక్షంగా ఉంటారని అర్చకులు హనుమాన్ ఈ సందర్భంగా తెలిపారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో కనకదుర్గమ్మవారికి చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.


# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి రావూరి శ్రీనివాసులు నాయుడు పదివేల రూపాయలు విరాళం

గుడ్లూరు,
నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి గుడ్లూరు వాస్తవ్యులు రావూరి శ్రీనివాసులు నాయుడు, రాధా రాణి దంపతులు 10 వేల రూపాయల విరాళం అందజేశారు. మంగళవారం ఆలయం నిర్మాణ ప్రాంగణంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావుకు ఫోన్ పే ద్వారా ఆ మొత్తాన్ని పంపారు. ఈ సందర్భంగా శ్రీరామ కోటి వ్రాసే పుస్తకాలను, హనుమాన్ చాలీసా పారాయణ పుస్తకాలను ఆ దంపతులకు అందజేశారు. విరాళం అందించిన శ్రీనివాసులు నాయుడు, రాధారాణి దంపతులకు ఆ సీతారామ లక్ష్మణ భరత శత్రుఙ్ఞ సహిత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్టు తరపున హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

# నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించిన శ్రీ గాయత్రి ఆణిముత్యాలు


Shaik. Mohaseen


Chavalam. Rajesh


Gurrapusala. Deepika


Palanki. Akhila


Nelapati. Akhila


Guttikonda. Lakshmi Narasimha

కందుకూరు,
ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నాలుగవ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించిన శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు.
-సి ఏ (సి ఎస్ సి)విభాగమునందు గుర్రపుసాల దీపిక 95% తో కాలేజీ ఫస్ట్.
- కాం( కంప్యూటర్) గుత్తికొండ లక్ష్మీనరసింహ 89% తో కాలేజీ ఫస్ట్.
- ఎస్ సి ( మ్యాథ్స్) విభాగము నందు నేలపాటి అఖిల 88% తో కాలేజీ ఫస్ట్.
- ఎస్ సి ( బోటనీ) విభాగమునందు షేక్ మొహసిన్ 91% తో కాలేజీ ఫస్ట్.
- కాం(జెన్) విభాగము నందు పాలంకి అఖిల 78% కాలేజీ ఫస్ట్.
- ఏ విభాగమునందు చవలం రాజేష్ 81% పర్సంటేజ్ తో కాలేజీ ఫస్ట్.
పై అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్. రామకృష్ణారావు , విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ , శ్రీ గాయత్రి విద్యా పరిషత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వి ఉషా చంద్రిక , శ్రీ గాయత్రి డీన్ పి. వెంకటేశ్వర్లు , శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి గీతా శ్రీనివాసరావు , అధ్యాపక మరియు అధ్యాపకతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు

# అంకమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే







కావలి,
కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో జరిగిన అంకమ్మ తల్లి గ్రామ పొంగళ్ల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం పాల్గొన్నారు.. ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన రుద్రకోట గ్రామస్తులు..గ్రామస్తుల ఆహ్వానం మేరకు పలువురు ఇళ్లకు వెళ్లి మాటామంతి కలిపారు. దాదాపు 17 ఏళ్ల క్రితం తిరునాళ్ళు జరిగాయని,అంకమ్మ తల్లి ఆశీస్సులతో మరలా ఇప్పుడు జరుగుతున్నాయని తెలిపారు..అంకమ్మ తల్లి తిరునాళ్ళను ప్రతి సంవత్సరం పండుగ వాతావరణలో ప్రశాంతంగా చేసుకుంటూ అమ్మ ఆశీస్సులు పొందుతూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిగ్రీ 4 వ సెమిస్టరు ఫలితాలలో శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కందుకూరు, : ఆంధ్ర కేసరి యూనివర్సిటీ 4%ష్ట్ర% సెమిస్టర్ ఫలితాలలో కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. బి సి ఏ లో.. చింతపల్లి నీరజ (89%) , పి అనిత (88%), కె అఖిల్ (87%), బి కాం కంప్యూటర్ లో..జడ శ్రావణి (83%), మేరీ (81%), నిఖిత (81%) బి ఎస్ సి కంప్యూటర్ లో శ్రీయుత (92%), నరేష్ (90%), మైత్రి(85%) సాధించారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను,కృషి చేసిన ఉపాధ్యాయులను బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు మరియు కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరివెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు.